# మురుగునీటి శుద్ధి కేంద్రం ప్రారంభం



బాలానగర్: ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం జేఎన్టీయూహెచ్‌లో వీసీ టి.కిషన్ కుమార్ రెడ్డి సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్టీపీ)ను ప్రారంభించారు. విశ్వ విద్యాలయం సుస్థిర పద్ధతులను పాటిస్తుందని పేర్కొన్నారు. హెచ్‌ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ అధికారులు విధించే మురుగునీటి సెస్సులో ఆదాను సృష్టిస్తుందన్నారు. వర్సిటీలో ఇప్పటికే పై కప్పుల నుండి పడే వర్షపు నీటి ప్రవాహాన్ని ఉపరితల ప్రవాహాన్ని సేకరించి భూగర్భ రీఛార్జి నిర్మాణాలు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో రెక్టార్ కె.విజయ్‌కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ కె. వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు పీజీఈసెట్ ఫలితాలు

హైదరాబాద్ సిటీ, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): పీజీఈసెట్-2026 ఫలితాలను శుక్రవారం విడుదల చేయనున్నట్లు కన్వీనర్ వెంకటేశ్వరరావు తెలిపారు. మధ్యాహ్నం 3.40 గంటలకు ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ వి.బాలకిష్టారెడ్డి ఈ ఫలితాలను విడుదల చేస్తారని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆంధ్రప్రభ

# జేఎన్‌టీయూహెచ్‌లో ఆధునిక ఎస్‌టీపీ ప్రారంభం



కూకట్‌పల్లి, జూన్ 4 (ఆంధ్రప్రభ) : జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్(జేఎన్‌టీయూహెచ్) సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో మరో ముందడుగు వేసింది. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా యూనివర్సిటీ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన ఆధునిక మురుగునీటి శుద్ధి కర్మాగారం (ఎస్టీపీ)ను వైస్ ఛాన్సలర్ డా.టి.కిషన్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఇటీవల విజయవంతంగా ట్రయల్ రన్ పూర్తి చేసుకున్న ఈ ఎస్టీపీ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడంతో క్యాంపస్‌లో ఉత్పత్తి అయ్యే మురుగునీటిని శుద్ధి చేసి పునర్వినియోగానికి ఉపయోగించనున్నారు. దీనివల్ల నీటి వృథా తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదం కానుంది. ఈ సందర్భంగా చీఫ్

**▪ సుస్థిర అభివృద్ధి దిశగా మరో అడుగు**

ఇంజనీర్ (ఎఫ్ఏసీ) డా.జి.వి.నరసింహ రెడ్డి మాట్లాడుతూ, జేఎన్‌టీయూహెచ్ ఇప్పటికే వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల రీఛార్జ్ వంటి పలు పర్యావరణహిత కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. కొత్త ఎస్టీపీ ద్వారా జీరో డిశ్చార్జ్ లక్ష్యాన్ని సాధించడంతో పాటు నీటి వినియోగంలో స్వయం సమృద్ధి దిశగా అడుగులు వేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ డా.కె.విజయ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డా.కె.వెంకటేశ్వర రావు, డైరెక్టర్లు, అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.